# నిరీక్షణ

ఎన్. భవాని

'శ్రీ ప్రియనర్సింగ్ హోమ్' చాలారద్దీగా ఉంది. వచ్చిపోయేరోగులతో. డాక్టర్ పద్మ ప్రియ ఎంతో ఓర్పుతో ఆదరంగా పేషంటులను పరామర్శిస్తోంది. అప్పటికి నర్సింగ్ హోమ్ ప్రారంభించి సంవత్సరం కాలేదు. అయినా ఎంతో పేరు ప్రతిష్ఠలు తెచ్చుకొన్న పద్మప్రియ అంటే అందరికీ ఎంతో గౌరవం అభిమానం, పద్మప్రియ డబ్బు మనిషి కాక పోవటమే అందుకు కొంత కారణం.

ఆమె రోగులపట్ల చూపే ఆప్యాయతాను రాగాలకు విలువ కట్టలేము. ఆమె రోగులను పరీక్షించటం పూర్తయ్యేసరికి దాదాపు పద కొండు గంటలయ్యింది. అప్పుడు తేలిగ్గా శ్వాస పీల్చుకుంది.

"మే ఐ కమిన్" చిలిపిగా చూస్తూ అడి గాడు ఓ వ్యక్తి.

"వై నాట్. కమిన్. అలా కూర్చోండి," మృదు మధురంగా పలికింది.

"ఇప్పుడుచెప్పండి" మెడలో వున్న స్టెత స్కోపు చేతిలోకి తీసుకుంటూ అడిగింది.

"నా పేరు శ్రీధర్" నవ్వుతూ చెప్పాడు.

"నేనడిగింది మీ పేరు కాదు" వస్తోన్న నవ్వునాపుకుంటూ అంది సీరియస్‌గా.

"అదే నా బాధ" టక్కున చెప్పాడు. చటుక్కున కళ్ళెత్తి అతని కళ్ళలోకి చూసింది.

"శ్రీధర్ ...." ఆమె పెదవులు వణి కాయి. నిగ్రహించుకోలేకపోయింది.

"డాక్టర్ పద్మప్రియ గారూ! నన్ను మరచిపోయినట్లు మీరు నటించటం చూస్తే చాల బాధగా ఉంది." శ్రీధర్ గొంతు బరువుగా పలికింది.

కుర్చీలోనుండి లేచి, టేబిల్ చుట్టూ తిరిగి అతని దగ్గరకు వచ్చింది పద్మప్రియ.

"డాక్టర్ పద్మప్రియను కాదు శ్రీధర్. ఎప్పుడూ నీ పద్మప్రియనే. ఇన్నాళ్ళూ నీవు కనిపించకపోతే నన్ను మర్చిపోయావేమోనని ఎంత కుమిలిపోయానో తెలుసా?" అతని కెదురుగా బల్లమీద వాలి నిల్చుని అంది

"అది సహజమే. మనం కలుసుకుని సంవత్సరం దాటింది కదూ మరి" అన్నాడు.

"అవును. యిన్నాళ్ళూ ఎందుకు కన్పించలేదు? నీవు మద్రాస్‌లో ఉన్నట్టు తెలిసింది. కాని అడ్రస్ తెలియలేదు."

"నాకు మద్రాస్ ట్రాన్స్‌ఫర్ అయింది ప్రియా. అమ్మ నా దగ్గరేవుంది. నిన్నెక్కడ కలుసుకుంటానో అని అమ్మ భయం. అందుకే అసలు ఎక్కడికీ కదలనివ్వదు." ఉన్న దున్నట్టు చెపుతున్న శ్రీధర్‌ని చూసి.

"అయితే ఆఫీస్‌కు కూడా వెళ్ళనివ్వటం లేదా?" ఎగతాళిగా అడిగింది. అది అర్థం చేసుకున్న శ్రీధర్ మరి సమాధానం చెప్ప లేకపోయాడు.

"మీ అమ్మగారికి యింకా నామీద కోపం

(మిగతా 49 వ పేజీలో)

# నిరీక్షణ

(6వ పేజీ తరువాయి)

పోలేదన్నమాట"

"ఊహూ" బాధగా నిట్టూర్చింది.

"మరి ఇప్పుడెలా రానిచ్చారు మీ అమ్మగారు. మరి పెళ్ళి.... అర్థోక్తిలో ఆగిపోయింది. అర్థం చేసుకొన్నా శ్రీధర్

"ఆ! ఆ! అయిపోయిందిగా? అందుకే అభ్యంతరం పెట్టలేను." ఆమె భావాలను చూస్తూ చెప్పాడు.

"శ్రీధర్...." అనుమానంగా చూసింది.

"నన్ను క్షమించు పద్మా" బాధను నటించాడు.

అతని కళ్ళల్లోకి ఒక్కసారి చూసి తృప్తిగా శ్వాస పీల్చింది.

"నెవర్ మైండ్, బాధపడకండి. సాయంత్రం మా యింటికొస్తే నాకు కాబోయే శ్రీవారిని పరిచయం చేస్తాను" క్రీగంట చూస్తూ చెప్పింది.

నెత్తిమీద పిడుగులు పడ్డట్టు అదిరిపడ్డాడు శ్రీధర్.

"ప్రియా...." అయోమయంగా చూశాడు.

"అవును శ్రీధర్. ఇన్నాళ్ళూ నీ కోసం ఆగాను. నన్ను పూర్తిగా మర్చిపోయి ఉంటావని నిర్ణయించుకుని వారం క్రితమే అమ్మ చూసిన సంబంధం చేసుకుంటానని మాటిచ్చాను" తేలిగ్గా చెప్పింది.

"ఇది నా అడ్రస్. క్రొత్తగా డాబా కొన్నాను. సాయంత్రం 8 గంటలకు రా" అడ్రస్ యిచ్చింది.

"అలాగే" బరువుగా పలికిందతని కంఠం. వెళ్ళటానికి లేచాడు.

"కనీసం శుభాకాంక్షలైనా చెప్పలేవు...." క్రింద పెదవి మునిపంటితో నొక్కిపట్టి అంది.

సూటిగా ఆమె కళ్ళలోకి చూశాడు. ఆ చూపుల వాడికి ఆమె చలించింది. అయినా అతను వివాహితుడు, తాను పరాయిదన్నట్లుగా – నిలబడి పోయింది.

"పెళ్ళికి రావద్దనా!" బాధగా నవ్వాడు.

"అబ్బే అదేమీ కాదు. నీవు రాకుండా నా పెళ్ళి జరుగుతుందా?" అన్నది పద్మప్రియ

"నేను రాకపోతే ఆగిపోతుందా!" మనసులో అనుకొని "సాయంత్రం వస్తాను అంటూ వెళ్ళిపోయాడు.

అతడు వెళ్ళినదెస చూస్తూ నిల్చుండిపోయింది పద్మప్రియ. ఆమె పెదవులపై చిరునవ్వు నృత్యం చేసింది.

పార్కులో ఒక మూల సిమెంటు బెంచిపై కూర్చున్న శ్రీధర్ ఆలోచనలు మాత్రం పద్మప్రియ చుట్టూ తిరుగుతున్నాయి

"ఏమిటీ పద్మ అంతర్యం? ఆమెకోసం తన యిన్నాళ్ళ నిరీక్షణ వ్యర్థమేనా? పద్మ లేకుండా నేను జీవించగలనా? అసలు యిన్ని అనర్థాలకు తన తల్లి కారణం. వర్ణాంతర వివాహానికి ఒప్పుకోలేదు. లేకపోతే యిన్నాళ్ళు ఆగేవాడేనా? చివరకు తల్లిని ఎదిరించి వచ్చింది పద్మను మరొకరికి అంకితం చెయ్యటానికా నో! నో! అలా జరగటానికి వీలు లేదు. ఈ పెళ్ళి జరగటానికి ఎంతమాత్రం నే నంగీకరించను. అంతే!" గట్టిగా నిర్ణయించుకున్నాడు.

టైం చూచుకున్నాడు.

లేచి మెల్లగా బయలుదేరాడు. పదే పదే పద్మప్రియ మాటలు మనసులో మెదులుతున్నాయి.

"డాక్టర్ పద్మప్రియను కాదు శ్రీధర్! ఎప్పటికీ నీ పద్మప్రియనే." అనే టప్పుడు ఆమె కళ్ళల్లో ఆరాధన కొట్టవచ్చినట్లు కనిపించేది.

మన నర్సింగ్‌హోమ్‌కి మనిద్దరి పేర్లు కలిపి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పబ్లిక్ వర్క్స్ - నీటిపారుదలశాఖ

## లీజు నోటీసు

1-1-1975 లగాయతు 31-12-1975 వరకు విజయవాడ వద్ద కృష్ణానదీ గర్భములో ఈ దిగువ నిర్దేశించిన ప్రదేశముల నుండి త్రవ్వి తీసుకొని పోవు ఇసుకపై చెల్లించు సీనరేజి వసూలుచేయు గుత్తాధికారము పొందుటకుగాను సీలు వేసిన కొటేషన్లు ఈ దిగువ సంతకముదారుచే 21-12-1974 వ తేదీ సాయంకాలము 3 గంటల వరకూ తీసుకొనబడును. సదరు కొటేషన్లు ఆ రోజు సాయంత్రం 4 గంటలకు తెరువబడును.

దరఖాస్తులు పంపుకొనుటకు ఆఖరు తేదీ 16-12-1974, ఆ తరువాత వచ్చు దరఖాస్తులు ఏ పరిస్థితులలోను ఆమోదించబడవు.

కొటేషన్లు అందుకొరకు నిర్దేశించబడిన పత్రములపైన మాత్రమే వ్రాసి దాఖలు చేయవలెను. సదరు పత్రములు సెట్టు ఒకటికి రు. 21/- (అక్షరాల ఇరువది ఒకటి రూపాయలు మాత్రము) అమ్మకపు పన్నుతో సహా ట్రెజరీలో చెల్లించి కృష్ణా సెంట్రల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి ఆఫీసులో 18.12.1974, 19.12.1974 తేదీలలో ఏ రోజునైనా ఆఫీసు పనిచేయు వేళలలో తీసుకొనవచ్చును. పైన ఉదహరించిన తేదీలను కారణము తెలుపకుండా పొడిగించుటకు గాని, వచ్చిన కొటేషన్లు నిరాకరించుటకు గాని ఎగ్జిక్యూటివ్ యింజనీరుగారికి అధికారము వున్నది.

ఒకటవ భాగము

ప్రకాశం బ్యారేజి వద్దనుండి ఎగువ మార్గను 6.5 కిలోమీటర్ల వరకుగల మొత్తము నదీ గర్భము. ధరావతు సొమ్ము రూ. 5,000/-

"శ్రీప్రియ నర్సింగ్ హోమ్" అని పెట్టాను శ్రీధర్," ఆమె మెడిసిన్ చదువుతుండగా అన్న మాటలు గుర్తుకొచ్చాయి.

"లేదు. పద్మ ఏదో నాటకమాడింది. లేకపోతే నిజంగా ఆ పేరెందుకు పెడుతుంది. ఆమె కోసం ఏడుసంవత్సరాలు నిరీక్షించావే. నా కోసం ఒక సంవత్సరం ఎదురుచూడలేదా?"

చకచకా నడుస్తూంటే ప్రక్కనే మల్లెలు కన్పించాయి. "నాకు మల్లెలంటే ఎంతో యిష్టం శ్రీధర్!" అన్న పద్మ మాటలు అప్రయత్నంగా గుర్తుకొచ్చాయి.

వెంటనే వాటినికొన్నాడు.

"నల్లని నీ జుట్టులో తెల్లని మల్లెలు ఎంతో అందంగా కనిపిస్తాయి ప్రియా" అంటూ సంతోషంగా ఆమె కురుల్లో తురిమేవాడు తను.

గడచిపోయిన మధురమైన ఆ రోజుల్ని గుర్తుచేసుకుంటూ నడిచాడు ఇంజనీర్ శ్రీధర్.

* * *

"శ్రీప్రియనిలయం" ముందు కారాపి చకచకా లోపలికెళ్ళి "అమ్మా! అమ్మా!

రెండవ భాగము

ప్రకాశం బ్యారేజి నుండి దిగువను గుంటూరు జిల్లావైపునది మార్జను 65 కిలోమీటర్ల వరకూ నది మధ్య నీటిపాయకు దక్షిణంవైపు భాగము.

ధరావతు సొమ్ము రూ. 5,000/-

మూడవ భాగము

ప్రకాశం బ్యారేజి నుండి దిగువను నది మధ్య నీటిపాయకు ఉత్తర భాగములో కృష్ణాజిల్లావైపు రివరు మార్జిను 18 కిలోమీటర్ల వరకు అనగా కృష్ణలంక శివాలయం వరకు

ధరావతు సొమ్ము రూ. 10 000/-

నాల్గవ భాగము

కృష్ణానది నీటిపాయకు ఉత్తర భాగములో నది ఎడమ మార్జిను 18 కిలోమీటర్ల నుండి (కృష్ణలంక శివాలయము) 65 కిలోమీటర్ల వరకు అనగా యనమల కుదురు కొండ వరకూ.

ధరావతు సొమ్ము రూ. 5 000/-

సదరు ధరావతు సొమ్ము ముందుగా "రెవిన్యూ డిపాజిట్" ఖాతాకు ట్రెజరీలో చెల్లించి సదరు చలానా కొటేషనుకు జతపర్చి పంపవలెను. ధరావతు చలానాలు లేని కొటేషన్లు ఎట్టి పరిస్థితులలోను అంగీకరింపబడవు. అంగీకరించిన కొటేషన్‌కు చెల్లించిన ధరావతు మొత్తం వేలం షరతుల సక్రమ నిర్వహణకు గాను సెక్యూరిటీగా ప్రభుత్వము వద్ద వుంచబడును.

(సం) డబ్ల్యు. రాజగోపాలన్
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి.,
కృష్ణా సెంట్రల్ డివిజన్ — విజయవాడ-2.

విజయవాడ
16-11-1974

అంటూ సంతోషంగా పిల్చింది.

"అమ్మగారు ఎవరో బంధువు లింటికి వెళ్ళారమ్మా! వచ్చేసరికి పొద్దు పోతుందని చెప్పారు" వంట మనిషి చెప్పింది.

వాచీ చూసింది.

"అబ్బ! మరో అరగంటలో శ్రీధర్ వస్తాడు."

"మనింటికి అతిథులొస్తున్నారు. కోడిగ్రుడ్డు ఆమ్లెట్, టొమాటో చిప్స్ స్పెషల్ చెయ్యి. పావు గంటలో అయిపోవాలి." తొందర చేసింది. వంటమనిషిని.

"అలాగే నమ్మా." అంటూ వంటింటి వైపు కదిలిందామె.

"అలాగే టొమాటో చట్నీ కూడా చేయండి" మళ్ళీ చెప్పింది,

తలూపుతూ వెళ్ళిపోయిందామె

"ప్రియా, డాక్టర్ బలానికి కోడిగ్రుడ్డు తీసుకోమన్నాడు. ఆమ్లెట్ వేసి పెట్టావా?" నవ్వుతూ అడిగేవాడు శ్రీధర్.

"ఏ డాక్టరు చెప్పింది, నాకుచూపిస్తావా!" ఉడికించేది తాను

అతడు మొహం మాడ్చుకునే వాడు.

"ఏ డాక్టరైతే నీ కెందుకు. ఇష్టమైతే చేసి

పెట్టు లేదా మానెయ్యి."

"అంతే అంతే నాకది తినాలని ఉంది అని చెప్పటానికి మధ్య బ్రాహ్మణత్వం అడ్డు వస్తుందా!" ఎత్తిపొడిచేది.

"ఆ! నాకే తినాలని ఉంది. యేం తప్పా?" రోషంగా అడిగాడు

"అబ్బే తప్పని ఎవరన్నారు. కాకపోతే ఒకటి మాత్రం నిజం. మీరు కూడా తినటం మొదలు పెట్టాకనే కోడిగ్రుడ్డు ధరలు తెగిపోయాయి కాదంటావా శ్రీధర్?...." అవన్నీ తలంచుకుంటూ నవ్వుకుంది పద్మప్రియ.

గబగబ స్నానంచేసి పింక్ బోర్డరున్న బ్లాక్ శారీ, బ్లాక్ బ్లౌజ్ వేసుకుంది. ఈ మాచింగ్ శ్రీధర్‌కి ఎంతో ఇష్టం అనుకుంది.

అద్దంముందు కూర్చుని జడ అల్లటం పూర్తిచేసి, తుది మెరుగులు దిద్దుతోంది.

"అమ్మా! మీ కోసం ఎవరో వచ్చారు" పనిమనిషి వచ్చి చెప్పింది.

"వస్తున్నాను. మీరు రెండు కప్పుల కాఫీ కలిపి తీసుకురండి" ఆర్డర్ జారీచేసింది.

"కరెక్ట్ టైమ్ కొచ్చావ్!" శ్రీధర్‌ను ఎదురువస్తూ అడిగింది.

తనకిష్టమైన మాచింగ్‌లో అప్సరసలా కనిపిస్తున్న పద్మప్రియకేసి చూస్తూ, పూలందించాడు మౌనంగా.

"మీరు తెస్తారనే నేను కొనటం మానేశాను" పూలు తీసుకుంది.

ఇద్దరూ కూర్చున్నారు.

"కాఫీ తీసుకోండి" తెచ్చిపెట్టిన ట్రేలో నుండి ఒక కప్పు అతని చేతికందించి, మరొకటి తను తీసికొంది.

"మీరేమీ మాట్లాడటం లేదు" ఖాళీ కప్పు క్రింద పెడుతూ అడిగింది.

"కాబోయే వారిని చూపిస్తానన్నావ్"

"కాబోయేవారు ఎవరో కాదు. అయిన వారే" చిలిపిగా చెప్పింది.

వళ్ళు మండిపోయింది శ్రీధర్‌కి. "అయిన వారట అయినవారు చూసి ఎలా నవ్వుతూ చెప్తుందో.

"రండి చూపిస్తాను. ప్రస్తుతం ఆయన ఫొటో చూపిస్తాను." నవ్వుతూ తన గది వైపు దారితీసింది. మౌనంగా అనుసరించాడు

పూలు స్టూలు మీద పెడుతూ "కూర్చోండి" అంది. అల్మైరా దగ్గరకు నడిచింది.

"ఓసారి కళ్ళు మూసుకోండి" చేతులు రెండు వెనుక ఉంచుకుని అంది.

"ఫొటో చూపించటానికి దాగుడు మూతలెందుకు?" చిరాగ్గా అన్నాడు

"అబ్బబ్బ! కళ్ళు మూసుకుంటే ఏమయింది!" విసుగునటించింది. "పోనీ నేనే మూస్తాను" అంటూ అతని రెండు కళ్ళూ ఒకచేత్తో మూసింది.

విసురుగా ఆ చేతిని త్రోసేశాడు శ్రీధర్. ఎదురుగా చిన్న అద్దంలో తన ప్రతిబింబం. ఒక్కక్షణం నిర్ఘాంతపోయాడు. "ప్రియా" ఆశ్చర్యానందాలతో పిలిచాడు.

కనురెప్పలు కొంటెగా టపటపలాడించింది.

"పెళ్ళయిందని చెప్పినా యింటికి పిల్చి అద్దంలో నా బొమ్మ చూపించటంలో అంతరార్థం తెల్సుకోవచ్చా ప్రియా?"

"దానిలో అంత రహస్యమేముంది. నిజంగానే నీకు పెళ్ళయితే నా కోసం ప్రత్యేకంగా యిక్కడికి వచ్చేవాడివేకాదు నాకు పెళ్ళి కుదిరిందంటే, నీవు ప్రియా, అని బాధగా పిలుస్తూ అయోమయంగా చూశావు. కనీసం నాకు వెడ్డింగ్ కార్డు పంపించకుండా మరొకరిని చేసుకోవు. ఇదంతా కేవలం నన్నేడిపించడానికేనని కనిపెట్టేశాను. నేనూ నాటకం ఆడాను" అతని జుట్టులోకి వేళ్ళుపోనిస్తూ అంది.

"నా పద్మ ఎంత గడుసుది." ఆమెను దగ్గరకు తీసుకుంటూ అన్నాడు శ్రీధర్.

తరువాత కొద్ది రోజులకి వాళ్ళకి పెళ్ళి జరిగిపోయింది. నిరీక్షణ ఫలించింది. ★